మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

ఉప్పల్: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్‌పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి


ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్


మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నాయకులు, పిల్లలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఘనంగా..గణతంత్రం

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డినగర్‌లో జెండాను ఎగుర వేసిన కార్పొరేటర్ చేతన హరీశ్


చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఐలా కార్యాలయం వద్ద టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, ఐలా కమిషనర్ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి హనుమాన్ ప్రసాద్, ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, పారిశ్రామికవేత్తలు తదితరులు

- వీధివీధిన ఎగిరిన జాతీయ జెండా
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, నాయకులు, ప్రజలు

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలోని డివిజన్లు, మండలాలు, గ్రామాల్లో జాతీయ జెండాలను వీధివీధిన ప్రజలు ఎగురవేశారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నారు. పలు పాఠశాలల్లో జెండావిష్కరణ అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

బోడుప్పల్ : బోడుప్పల్ బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి

పీర్జాదిగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి, నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ నాగమణి,పాల్గొన్న చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, కౌన్సిలర్లు,అధికారులు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ డాకు నాయక్ ఆధ్వర్యంలో...

ఘట్‌కేసర్ గ్రంథాలయం వద్ద జెండావిష్కరణలో పాల్గొన్న చైర్‌పర్సన్ పావని, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్


పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి,కమిషనర్ వీరారెడ్డి


కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ సుచరిత

శామీర్‌పేట: తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటగోపాల్ జెండాను ఆవిష్కరించారు. చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.


మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీలో కార్యాలయ ఆవరణలో జెండావిష్కరణలో పాల్గొన్న కమిషనర్ నాగిరెడ్డి, చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివరర్ధన్ రెడ్డి, నాయకులు

ఉప్పల్: నాచారంలో కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్

కీసరలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర వేడుకలు

చర్లపల్లిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్, జనవరి26: బోడుప్పల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వేణుగోపాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బొల్లిగూడెం, అంజయ్య ఎంక్లేవ్, అమ్మసాయి వెంకట్‌రెడ్డినగర్ కాలనీ, ఎస్‌బీఆర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రాజలింగం కాలనీ, సూరజ్‌నగర్ కాలనీ, మహాలక్ష్మీనగర్, బాలాజీనగర్, లక్ష్మారెడ్డినగర్ తదితర కాలనీల్లో ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

కీసర: బర్సీడూడ 11కేవీ ఫీడర్ పరిధిలో సోమవాం విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు. రాంపల్లిదాయర సబ్‌స్టేషన్ బర్సీగూడ 11కేవీ ఫీడర్ మరమ్మతుల వల్ల ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం గంటల వరకు బర్సీగూడ గ్రామం, వన్నీగూడ, తిరుమల ఇంజినీరింగ్ కళాశాల, వివేకానంద కాలేజీ, బర్సీగూడ అగ్రికల్చర్, వన్నీగూడ అగ్రికల్చర్ ఏరియాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ తెలిపారు.

దేవరయాంజాల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం


దేవరయాంజాల్‌లో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న కౌన్సిలర్ ఉమశ్రీనివాస్

శామీర్‌పేట, జనవరి 26: అన్ని రంగాల్లో దేవరయాంజాల్‌ను అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కౌన్సిలర్ ఉమాశ్రీనివాస్ అన్నారు. తూంకుంట మున్సిపల్ 16వ వార్డు దేవరయాంజాల్‌లో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్, టీచర్ నర్సింహారెడ్డి, ఆర్.శోభ, నారాయణ(రాజు), బాలకృష్ణ, కృష్ణ, వెంకట్, భిక్షపతి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్, జనవరి 26: ఎన్ఎఫ్‌సీనగర్‌లోని సీనియర్ సిటిజన్లకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ అనారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని సీ-2 పార్కులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డిల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సోమయ్య, కార్యదర్శి సుందర్‌రావు, ఎన్ఎఫ్‌సీనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రూప్‌చంద్, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ నారాయణ, సన్‌రైజ్ ఛారిటబల్ ట్రస్టు కార్యదర్శి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ రమేశ్, మాజీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు లింగస్వామి, యాదగిరి, విమల, ప్రేమలత, శశికళ పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీనగర్‌లో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, రమాదేవి, సంగీతలను సన్మానిస్తున్న ఎన్ఎఫ్‌సీనగర్ సీనియర్ సిటిజన్లు.

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి, పాల్గొన్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు

గౌతంనగర్ డివిజన్‌లో జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

ఉప్పల్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రావు

దమ్మాయిగూడ 13వ వార్డులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ రమేష్‌గౌడ్

జెండా ఆవిష్కరణకు నోచుకొని చీర్యాల్ పంచాయతీ వార్డు కార్యాలయం

కీసర, చీర్యాల్ వార్డు కార్యాలయాల్లో
ఎగరని జాతీయ జెండా

కీసర, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా జాతీయ జెండా రెపరెపలాడింది. కానీ కీసర,చీర్యాల్ వార్డు కార్యాలయాల్లో స్థానిక అధికారులు జాతీయ జెండాను ఎగరవేయలేదు. అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జెండా ఆవిష్కరణకు నోచుకొని కీసర పంచాయతీ వార్డు కార్యాలయం

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమిపూజ


ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఓపెన్ జిమ్ పనులకు భూమి పూజ చేస్తున్న కౌన్సిలర్ వెంకట్ రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 26: ఎన్ఎఫ్‌సీనగర్ వాసుల సంక్షేమమే లక్ష్యంగా ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధి ఎన్ఎఫ్‌సీనగర్ బీ-1 పార్కులో ఆదివారం ఓపెన్ జిమ్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేశ్, మాజీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, లింగస్వామి, వినయ్, సీనియర్ సిటిజన్‌లు సుందర్ రావు, యాదయ్య, మల్లయ్య, మహిళలు లక్ష్మి, రాధ అంబుజం, అశ్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న మణికంఠా గౌడ్

మేడ్చల్, జనవరి 26 : మేడ్చల్ పెద్ద చెరువు అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.4 కోట్లు కేటాయించాలని కోరుతూ మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డికి ఆదివారం 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠా గౌడ్ వినతి పత్రం సమర్పించారు. ఈ నిధులతో చెరువును అభివృద్ధి చేయడంతో పాటు చెరువులో కలుస్తున్న డ్రైనేజీ నీళ్లను మళ్లించాలని కోరారు.

ఉత్తమ సేవలకు 'ప్రశంస'

జవహర్‌నగర్, జనవరి 26: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రసాయికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు చేతల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రసాయి మాట్లాడుతూ ప్రశాంసా పత్రం అందుకున్నందుకు సంతోషంగా ఉందని, నాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వ భూములు కాపాడుతూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

కలెక్టర్ గౌతమ్ పోట్రు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరేంద్రసాయి

జాతీయ జెండాకు అవమానం

పొరపాటును గుర్తించి, జాతీయ పతాకాన్ని సరి చేస్తున్న నేతలు

మేడ్చల్, జనవరి 26 : మేడ్చల్ మున్సిపాలిటీ జాతీయ జెండాకు అవమానం జరిగింది. మేడ్చల్ మున్సిపాలిటీలోని వివేకానంద విగ్రహం వద్ద ఉన్న పార్కులో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. వెంటనే జరిగిన పొరపాటును గుర్తించిన నాయకులు తిరిగి జాతీయ పతాకాన్ని కిందికి దింపి తిరిగి యథావిధిగా ఎరుగువేశారు. ఈ విషయంపై జాతీయ జెండాను ఎలా ఆవిష్కరిస్తున్నమో కూడా తెలియకుండా నేతలు పతాకాన్ని ఆవిష్కరించడమేమిటని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

భారీగా తరలిరండి

రథయాత్రలో పాల్గొన్న ఎమ్మార్పీస్ నాయకులు

మేడ్చల్, జనవరి 26: వచ్చే నెల 7వ తేదీన మండే మాదిగల గుండెల చప్పుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా సోమవారం ఘట్‌కేసర్‌లో జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షుడు ఎన్‌వై అశోక్ మాదిగ, నాయకుడు కేశపాగ రాంచందర్ మాదిగ కోరారు. ఆదివారం మేడ్చల్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించిన అనంతరం అంబేద్కర్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార స్వామి మాదిగ, రామచంద్ర మాదిగ, శంకర్ మాదిగ, భానుచందర్, యాదయ్య మాదిగ, నర్సింగ్ మాదిగ, శివకుమార్ మాదిగ, పరశురాం మాదిగ, మహేశ్ మాదిగ, రవి మాదిగ, సాయిలు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, చందర్ మాదిగ, మారేపల్లి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మల్లాపూర్, జనవరి 26: మల్లాపూర్ కురుమసంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. కురుమసంఘం అధ్యక్షులుగా చిగుళ్ల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమసంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని నూతన అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల కమిటీ మెంబర్లుగా సూర్ణం రాజేష్, బెల్లం గట్టయ్య, బెల్లం బక్కయ్య, కందిరాములు, నాగ మల్లేష్, కొమురయ్య, రాజు వ్యవహరించారు.